## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.20.12.2018.**

## పెళ్ళి చేసుకుంటానని మోసం గించి బంగారు చైనుతో ఉడాయించిన నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.164/2018 సెక్షన్ 420, 379 ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన విజయనగరం జిల్లా, కొండకర్ల రోడ్డు, వై.ఎస్.నగర్‌కు చెందిన బండారు రామ్ చరణ్ కుమార్ అలియాస్ రామ్ అలియాస్ కార్తిక్(34)పై ది.20.12.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసుకు సంబంధించి విజయవాడ, కంకిపాడు గ్రామనికి చెందిన 21 సంవత్సరాల మహిళకు పై నిందితుడు ఫోన్ ద్వారా పరిచయం అయ్యి అమెకు ఫోన్ చేయడం మరియు మెసేజ్‌లు పెడుతూ ఆమెను పెళ్ళి చేసుకుంటానని నమ్మ బలికి ది.3.3.2018న కృష్ణలం పోలీస్‌స్టేషన్ పరిధిలోని లబ్బీపేట వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరకు రమ్మనగా, ఆమె వెళ్ళగా తనను పెళ్ళి చేసుకుంటాను అని మాయమాటలు చెప్పి ఆమె మెడలోని బంగారు చైను చూసి ఇస్తాను అని చెప్ప బైకుపై అమెను ఎక్కించుకుని గవర్నర్‌పేట, అప్సరా థియేటర్ వద్దకు ఆమెను తీసుకుని వెళ్ళి బండి పార్క్ చేస్తానని చెప్పి అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ పి.రమేష్ గారు కేసులు నమోదు చేసి దర్యాప్తు నమిత్తం సిసిఎస్ పోలీస్ వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ ఎమ్.మోహన్ కుమార్ గారు దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయనగరం జిల్లా, కొండకర్ల రోడ్డు, వై.ఎస్.నగర్‌కు చెందిన బండారు రామ్ చరణ్ కుమార్ అలియాస్ రామ్ అలియాస్ కార్తిక్(34)ను ది.23.08.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా విజయనగరం జిల్లా, కొండకర్ల రోడ్డు, వై.ఎస్.నగర్‌కు చెందిన బండారు రామ్ చరణ్ కుమార్ అలియాస్ రామ్ అలియాస్ కార్తిక్(34)పై కోర్టులో నేరం రుజువైనందున 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.20.12.2018న నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఆరుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---